- నేటి నుంచి మరింత పెరగనున్న ఎండలు
- 1,016 ఆటిజం ట్యూటర్ పోస్టుల భర్తీకి గ్రీన్‌సిగ్నల్
- థర్డ్ డిగ్రీకి పాల్పడిన ఆత్మకూరు ఎస్ఐ సస్పెన్షన్
- సీఎం కేజ్రీవాల్‌కు ఎనిమిదోసారి ఈడీ సమన్లు
- కేబీఆర్ పార్కులో నిజాం కాలంనాటి పెట్రోల్ బంక్

..లోపలి పేజీల్లో

మన రాష్ట్రం మన పత్రిక

నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

లోక్‌పాల్ చైర్‌పర్సన్‌గా జస్టిస్ ఖాన్విల్కర్

రాష్ట్రపతి ముర్ము ఆమోదముద్ర ›7

బుధవారం WEDNESDAY 28.2.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+ 8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 12+4+ 8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 264 ‖ వెల (Price) రూ.6.50 | చవితి

బుధవారం, సూర్యోదయం: 6-35, సూర్యాస్తమయం: 6-22. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు మాఘ మాసం కృష్ణ పక్షం తిథి: చవితి తెల్లవారుజామున 4-18 వరకు. నక్షత్రం: హస్త ఉదయం 7-32 వరకు, తదుపరి చిత్త. వర్జ్యం: సాయంత్రం 4-30 నుంచి సాయంత్రం 6-17 వరకు. రాహుకాలం: పగలు 12-28 నుంచి పగలు 1-56 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-05 నుంచి పగలు 12-52 వరకు. అమృతకాలం: రాత్రి 3-13 నుంచి తెల్లవారుజామున 5-00 వరకు. సంకష్టహర చతుర్థి, చంద్రోదయం రాత్రి 9-27 గంటలకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

మార్చి నుంచి సీఏఏ!

దేశమంతా అమలుకు హోంశాఖ ట్రయల్ ›7

ఖరారైన తుది నిబంధనలు

రిజిస్ట్రేషన్లకు ఆన్‌లైన్ పోర్టల్

ప్రభుత్వ వర్గాల వెల్లడి

లోక్‌సభ ఎన్నికల కోడ్‌కు ముందే సీఏఏ ప్రకటన

గగన్‌యాన్ వ్యోమగాములు వీరే

భారత తొలి మానవ సహిత అంతరిక్ష యాత్ర 'గగన్‌యాన్' కోసం నలుగురు వ్యోమగాములు ఎంపికయ్యారు. వాయుసేన గ్రూప్ కెప్టెన్లు ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్, అంగద్ ప్రతాప్, అజిత్ కృష్ణన్, వింగ్ కమాండర్ సుభాన్షు శుక్లా వచ్చే ఏడాది స్వదేశీ వ్యోమనౌకలో రోదసీలోకి వెళ్లనున్నారు. ఢిల్లీలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఎంపికైన వ్యోమ సిబ్బంది వివరాలను ప్రధాని మోదీ ప్రకటించారు.

క్యాన్సర్ గోలీమార్!

టాటా సంస్థ పదేండ్ల శ్రమ ఫలితం

క్యాన్సర్ చికిత్సలో మైలురాయి

అరుదైన గోలీని అభివృద్ధి చేసిన ఏసీటీఆర్ఈసీ పరిశోధకులు

జూన్ నాటికి మార్కెట్లోకి ట్యాబ్లెట్.. ధర 100 రూపాయలే

క్యాన్సర్.. ఆధునిక మానవాళికి సవాల్ విసురుతున్న వ్యాధి. ప్రతి ఆరు మరణాల్లో ఒకటి అది కబళించినదే. ఈ తరుణంలో టాటా మెమోరియల్ సెంటర్ ఫర్ క్యాన్సర్ రిసెర్చ్ అండ్ ట్రీట్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ వైద్యరంగంలో ఓ ఆశారేఖగా నిలిచింది. తిరగబెట్టే క్యాన్సర్‌ను నివరించడానికి ఓ గోలీని తయారు చేసింది. జూన్ నాటికి ఈ ట్యాబ్లెట్ మార్కెట్లోకి రానున్నది. ›7

అధిక పెన్షన్‌కు కొత్త మెలిక

పింఛన్‌దారుల ఆశలపై నీళ్లుచల్లిన ఈపీఎఫ్‌వో

నిబంధనల మార్పుతో 40% తగ్గనున్న పెన్షన్ ›10

ఆంక్షలు గ్యారెంటీ!

'గృహజ్యోతి'కి సవాలక్ష నిబంధనలు.. 'మహాలక్ష్మి'కి కొరకరాని కొర్రీలు

మంగళవారం సచివాలయంలో గృహజ్యోతి పథకాన్ని ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్. చిత్రంలో మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి, కోమటిరెడ్డి, సీతక్క, సురేఖ తదితరులు

కుటుంబంలో ఒక్కరికే 'గృహజ్యోతి' వర్తింపు

సొంతిల్లు లేకపోతే కరెంటు బిల్లు కట్టాల్సిందే

కిరాయి ఇంట్లో ఉంటే జీరో బిల్లుకు దూరం

200 యూనిట్ల ఫ్రీ కరెంటుకు మార్గదర్శకాలు

నగరాల్లో అత్యధికంగా ఉన్నవి కిరాయి ఇండ్లే

హైదరాబాద్, ఫిబ్రవరి 27 (నమస్తే తెలంగాణ): గృహజ్యోతి పథకం పేరు గొప్ప.. ఊరు దిబ్బలా కనబడుతున్నది. గృహజ్యోతి పథకం కింద ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్తు అందిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో అట్టహాసంగా ప్రకటించుకున్నది. కానీ.. మార్గదర్శకాలకు వచ్చేసరికి పేదలెవరూ ఈ పథకం కిందికి రాకుండా అడ్డుకట్ట వేసినట్టుగా కనబడుతున్నది. సొంత ఇల్లు లేని వారు, కిరాయి ఇంట్లో ఉంటున్నవారు రాష్ట్రవ్యాప్తంగా లక్షల్లో ఉంటారు. ఇప్పుడు వీరందరూ 'జీరో బిల్లు'కు అనర్హులని మార్గదర్శకాలు స్పష్టం చేస్తున్నాయి. తెల్లరేషన్ కార్డు ఉన్న ఒక కుటుంబానికి ఎన్ని విద్యుత్తు కనెక్షన్లు ఉన్నా.. అందులో ఒక్క కనెక్షన్‌కు మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాల్లో స్పష్టంగా పేర్కొన్నది. విద్యుత్తు శాఖ లెక్కల ప్రకారం రాష్ట్రంలో 200 యూనిట్లలోపు విద్యుత్తు వాడే వినియోగదారుల సంఖ్య 1.05 కోట్లు. ఇందులో కనీసం పావుశాతం మందికి కూడా జీరో బిల్లు వస్తుందా? లేదా? అనే అనుమానాలు మొదలయ్యాయి. ఇందుకు అనేక కారణాలు ఉన్నాయి.

- తెల్లరేషన్ కార్డులు ఉన్నవారికి మాత్రమే పథకం వర్తిస్తుందని ప్రభుత్వం తేల్చి చెప్పింది. కాబట్టి 1.05 కోట్ల మందిలో కొంత మందికి కోత పడుతున్నట్టే.
- సొంతిల్లు లేక అద్దెకు ఉంటున్న తెల్ల రేషన్‌కార్డుదారులెవరికీ ఈ పథకం వర్తించదనే ›5వ పేజీలో

సబ్సిడీ గ్యాస్ సగం మందికే

ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకొంటేనే సబ్సిడీ

దరఖాస్తుదారుడి పేరుతో గ్యాస్ కనెక్షన్ తప్పనిసరి

తెల్ల రేషన్‌కార్డు కలిగినవారికే పథకం వర్తింపు

మూడేండ్ల సగటు ఆధారంగా సిలిండర్ల కేటాయింపు

బుకింగ్ సమయంలో మొత్తం బిల్లు చెల్లించాల్సిందే

ఆ తర్వాత లబ్ధిదారుల ఖాతాల్లో సబ్సిడీ జమ

మహాలక్ష్మి పథకం విధి విధానాలు విడుదల చేసిన ప్రభుత్వం ›5

మంగళవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. చిత్రంలో మాజీ మంత్రులు గంగుల కమలాకర్, వీ శ్రీనివాసగౌడ్

చలో మేడిగడ్డ

1న బరాజ్ సందర్శనకు బీఆర్ఎస్ బృందం

కాళేశ్వరం అన్ని నిర్మాణాల పరిశీలన: కేటీఆర్

- మీడియాను, నిపుణులనూ తీసుకెళ్తాం
- కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని ఎండగడతాం
- తెలంగాణ జలవిజయం వెనుక కాళేశ్వరమే
- కాళేశ్వరం అంటే మేడిగడ్డ ఒక్కటే కాదు
- ఆకలి కేకల నుంచి అన్నంగిన్నెగా మార్చాం
- బరాజ్ కొట్టుకుపోవాలని ప్రభుత్వం కుట్ర
- వెంటనే మరమ్మతుచేసి సాగు నీళ్లివ్వండి
- రైతులను, ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, ఫిబ్రవరి 27 (నమస్తే తెలంగాణ): మేడిగడ్డ బరాజ్‌ను రాబోయే వర్షాకాలం వరకు మరమ్మతులు చేయకుండా వచ్చే వరదలకు కొట్టుకుపోయేలా చేసేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు ఆరోపించారు. బరాజ్ కొట్టుకుపోతే కేసీఆర్ నిర్మించిన ప్రాజెక్టు కొట్టుకుపోయిందని దుష్ప్రచారం చేయాలని పథకం వేసిందని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి మాటల్లో ఇదే ఉద్దేశం కనపడుతున్నదని అన్నారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. మేడిగడ్డ బరాజ్‌కు వెంటనే మరమ్మతులు చేసి రైతులకు సాగు నీరు అందించాలని డిమాండ్ చేశారు. ఆకలి కేకల తెలంగాణను ›3వ పేజీలో

ర్యాడిసన్ డ్రగ్స్ కేసులో

డైరెక్టర్ క్రిష్!

ఆయనతోపాటు నిర్మాత కేదార్‌నాథ్‌పైనా ఎఫ్ఐఆర్

హోటల్ యజమాని కొడుకే పార్టీల నిర్వాహకుడు

డ్రగ్స్ సరఫరా చేస్తున్నది హోటల్ మాజీ ఉద్యోగి

10సార్లు కొకైన్ సరఫరా చేసినట్టు ఒప్పుకోలు ›5

నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

నిమిషం ఆలస్యమైనా అనుమతి నిరాకరణ

ఆందోళనకు గురయ్యే వారికోసం టోల్‌ఫ్రీ నంబర్లు ›8

బెంగళూరుకు పన్నుపోటు!

ఆస్తి పన్ను భారీగా పెంచనున్న కర్ణాటక కాంగ్రెస్ సర్కారు

రెంటల్ ప్రాపర్టీలపై రెట్టింపు ట్యాక్స్.. ఆకాశాన్ని తాకనున్న అద్దెలు!

గైడెన్స్ విలువ ఆధారంగా పన్ను సేకరణ.. ముసాయిదా సిద్ధం ›8

దాహార్తి తీర్చడంలోనూ లాభనష్టాలా?

- సర్కారు అంటే రియల్ ఎస్టేట్ సంస్థా? ›2
- ప్రజాక్షేమాన్ని లాభనష్టాలతో పోలుస్తారా?
- మిషన్ భగీరథలోనూ లాభం వెతికేవ్యక్తి సీఎం కావడం దురదృష్టకరం: హరీశ్‌రావు

సెకండ్ క్లాస్ చార్జీల

పునరుద్ధరణ

ప్యాసింజర్ రైలులో ఇకపై కొవిడ్‌కు ముందరి చార్జీలే

ప్రయాణికులకు ఊరట

మంగళవారమే అమల్లోకి ›7

సాగునీటి కోసం రాస్తారోకో ‖ *ఖమ్మం జిల్లా కూసుమంచి మండల రైతులు సాగునీటి కోసం రోడ్డెక్కారు. పాలేరు రిజర్వాయర్ నుంచి నీటిని వదిలి 5వేల ఎకరాలను కాపాడాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రాస్తారోకో చేపట్టారు.*

పతనం అంచున హిమాచల్ సర్కార్

కూలిపోయే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం

అవిశ్వాసం పెట్టే యోచనలో బీజేపీ

రాజ్యసభ ఎన్నికల్లో అధికారపక్ష ఎమ్మెల్యేల క్రాస్ ఓటింగ్‌తో సంకేతం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27: హిమాచల్‌ప్రదేశ్‌లో మంగళవారం జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేల క్రాస్ ఓటింగ్‌తో రాష్ట్రంలోని హస్తం పార్టీ ప్రభుత్వం పతనం అంచుకు చేరుకొన్నది. ఆరుగురు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఆ పార్టీ ప్రభుత్వానికి మద్దతిస్తున్న మరో ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యేలు బీజేపీ అభ్యర్థికి ఓటేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో సీఎం సుఖ్విందర్ సింగ్ సుఖు ›7వ పేజీలో

టాస్‌లో నెగ్గిన బీజేపీ

హిమాచల్‌లో కాంగ్రెస్‌కు షాక్

గెలవాల్సిన సీటు ప్రత్యర్థి కైవసం

రాజ్యసభ ఎన్నికల్లో ఫలితం టై.. టాస్‌తో విజేత ఎంపిక ›7

మూడు రాష్ట్రాల్లో క్రాస్ ఓటింగ్

సాంచా సంక్షోభం

మూగబోయిన సిరిసిల్ల మరమగ్గాలు

నేడు సిరిసిల్లలో కార్మికుల మహాధర్నా

ఆర్డర్లివ్వని సర్కారు.. వస్త్ర పరిశ్రమ కుదేలు

30వేల సాంచాల్లో పనిలేక సగం మూలకు..

ఉత్పత్తి, ఉపాధి లేక రోడ్డున పడిన నేతన్నలు

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నది. పాలిస్టర్ ఉత్పత్తులకు గిరాకీ లేక ఆర్థిక మాంద్యంతో ఆగమవుతున్నది. పరిశ్రమలో 30 వేల సాంచాలుండగా.. అందులో సగం మూలనపడ్డాయి. ఫలితంగా వందలాది మంది నేతన్నలు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ ఆర్డర్లు ఇవ్వకపోవడంతో ఈ పరిస్థితి దాపురించిందని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. సర్కారు తీరును వ్యతిరేకిస్తూ బుధవారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నేతన్నలతో కలిసి సీఐటీయూ మహాధర్నా నిర్వహించనున్నది. ›3

ఒక్క ఊరు.. వంద బోర్లు

సాగునీటి కోసం రైతుల తిప్పలు.. నెల రోజుల్లో ఏదుట్ల జల్లెడ

- అడుగంటిన భూగర్భ జలాలు
- ఎండిన చెరువులు.. తడారిన పొలాలు
- దిక్కుతోచని స్థితిలో బోర్ల డ్రిల్లింగ్
- 20 బోర్లలో చుక్కనీరూ పడలే..
- ఏకంగా 5 బోర్లేసిన రైతు ప్రకాశ్‌శర్మ

కాంగ్రెస్ తెచ్చిన కరువు ›2

పోయిన యేడు యాసంగిలో చెరువులు, కుంటల్లో నీళ్లుండేవి. అసొంటిది ఇప్పుడు కాలువలు ఎండిపోయినయ్. చెరువులు అడుగంటినయ్. పెట్టుబడి పెట్టి వేసిన పంటను కాపాడుకోవడానికి రైతులు తండ్లాడుతున్నరు. భూగర్భజలాలూ అడుగంటిన వేళ.. వనపర్తి జిల్లా ఏదుట్ల రైతులు భగీరథ ప్రయత్నం చేస్తున్నరు. కేవలం నెలరోజుల వ్యవధిలోనే ఆ ఊరిలో వంద బోర్లు వేశారంటే తెలంగాణ రైతును క్రమంగా కరువు ఎలా కమ్మేస్తున్నదో అర్థమవుతున్నది.